క్లుప్తంగా

క్షయ నివారణే లక్ష్యం



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ సౌమ్య

హుకుంపేట: మండలంలోని బాకురు గ్రామంలో టీబీ నివారణకు ఉప్ప ప్రభుత్వ ఆస్పత్రి వైద్యాధికారి డాక్టర్ సౌమ్య అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షయ వ్యాధి రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించి అప్రమత్తంగా ఉండాలన్నారు. రెండు వారాలపై బడి దగ్గు, కఫంతో రక్తం రావడం వంటి లక్షణలు కలిగి ఉంటే తక్షణమే పరీక్షలు చేయించుకోవాలన్నారు. జర్రకొండ పంచాయతీ గేదేలపాడులో వైద్య శిబిరం నిర్వహించి 24మందికి కఫం పరీక్షలు చేశారు. టీబి సూపర్‌వైజర్ సదానందం, సిబ్బంది ఉన్నారు.

కలెక్టర్‌కు అభినందనలు



కలెక్టర్ విజయసునీతకు అభినందనలు తెలుపుతున్న ఉపాధ్యాయ సంఘం సభ్యులు

సాక్షి,పాడేరు: ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ విజయసునీతను గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం నేతలు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర, జిలా అధ్యక్షులు సూర్యనారాయణ, నీలకంఠం, ప్రతినిధులు రామారావు, లింగమూర్తి, గంగా భవాని, సుభద్ర, సింహాచలం, సత్యనారాయణ, జయకృష్ణ తదితరులున్నారు.

ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా సన్యాసిదొర నియామకం



ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి కృతజ్ఞతలు తెలుపుతున్న సన్యాసిదొర

జి.మాడుగుల: వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా స్థానం కల్పించినందుకు పాడేరు ఎమ్మెల్యే, అరకు పార్లమెంట్ నియోజకవర్గం సమన్వయకర్త కొట్టగుల్లి భాగ్యలక్ష్మికి, పార్టీ అధిష్టానానికి లువ్వాసింగి ఎంపీటీసీ సభ్యుడు గబ్బాడి సన్యాసిదొర కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై పార్టీ ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పని చేస్తానన్నారు. ఈ సందర్భంగా పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలియజేశారు.

అందుబాటులో సంత షెడ్లు



సంత షెడ్లను పరిశీలిస్తున్న సర్పంచ్ పుష్పలత

చింతపల్లిరూరల్: మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన సంత షెడ్లను బుధవారం నుంచి అందుబాటులోకి తీసుకువచ్చామని సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాబార్డు నిధులు రూ.15 లక్షలు, పంచాయితీ నిధులు రూ.5 లక్షలతో 40 షెడ్లను నిర్మించామన్నారు. దుకాణదారులు,ప్రజలు అందరూ సహకరించి వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఎంపీటీసీ ధారలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆశాజనకంగా మామిడిపూత



అనంతగిరిలో మామిడి పూత

అనంతగిరి:అకాల వర్షాలు కారణంగా మండలంలోని మామిడిపూత ఆశాజనకంగా పూసింది.. రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది ఇదే సమయంలోని అంతంతమాత్రంగా ఉన్న మామిడిపూత పూయగా, దిగుబడి పెద్దగా రాలేదు. ఈ ఏడాది ఏ మామిడి చెట్టును చూసిన పూత విరగ్గాసింది. దిగుబడి బాగుంటుందని, రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఇంటింటికీ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు
- వైఎస్సార్‌సీపీ రోడ్‌షోకు విశేష స్పందన



సున్నంపాడులోని రోడ్ షో కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు

మారేడుమిల్లి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని, రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత బాబు అన్నారు. మారేడుమిల్లి మండలం సున్నంపాడు, జీఎంవలస, ఆకుమామిడికోట, బోదులూరు, మారేడుమిల్లి గ్రామంలో బుధవారం వైఎస్సార్‌సీపీ వాహనమిత్ర రోడ్ షో కార్యక్రమం జరిగింది. తొలిత సున్నంపాడు గ్రామం నుంచి రోడ్ షో కార్యక్రమం ప్రారంభమైంది. కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, యువత, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్ని వారికి పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. రోడ్ షోకు అయా గ్రామాల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత బాబు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలోనే ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి జరిగిందన్నారు. ఏళ్ల తరబడి రోడ్డు సౌకర్యం లేని గ్రామాలకు రోడ్డు నిర్మించామన్నారు. నాడు- నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలు మౌలిక సదుపాయాల కల్పనతో రూపురేఖలు మారిపోయాయన్నారు. పోడు భూములకు హక్కులు కల్పించి రైతు భరోసా కల్పించడం జరిగిందన్నారు. అవినీతికి తావు లేకుండా పథకాల సొమ్మును నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి జమ అయిందని వెల్లడించారు. మరలా జగన్ మోహన్ రెడ్డికి మరోక అవకాశం కల్పించాలని కోరారు. ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసిన జగనన్నకు అందరూ అండగా నిలవాలని కోరారు. ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకీ భారీ మెజార్టీతో గెలిపించి, జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. ఎంపీపీ సార్ల లలిత కుమారి, జెడ్పీటీసీ సభ్యుడు గొర్లె బాలాజీ బాబు, కో-ఆప్షన్ సభ్యుడు గురుకు ధర్మరాజు, సర్పంచ్‌లు కొండ జాకబ్, ప్రభాకర్ రెడ్డి, కారం లక్ష్మి, వైస్ సర్పంచ్ బి. వీరబాబు, పార్టీ మండల కన్వీనర్ సత్తి సత్యనారాయణ రెడ్డి, కార్యదర్శి బి. గంగరాజు, జేసీఎస్ మండల కన్వీనర్ గొర్లె అనిల్ ప్రసాద్ (బాబీ), ఏఎంసీ డైరక్టర్ దూడ స్మీత్, నాయకులు బి. వెంకట్రావు, శ్రీనివాసు రెడ్డి, యూత్ సభ్యులు విక్టర్ బన్ను, కె. సురేష్, బి. సురేష్, చిన్న నారాయణ రావు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలోనే ఏజెన్సీ అభివృద్ధి



మండిభలో మాట్లాడుతున్న అరకు అసెంబ్లీ సమన్వయకర్త మత్స్యలింగం



హుకుంపేటలో రీసర్వే పట్టాలు పంపిణీ చేస్తున్న మత్స్యలింగం, ఎంపీపీ రాజుబాబు

ముంచంగిపుట్టు: మండలంలో గల జర్రెల పంచాయతీ మండిభ, బోడ్డగొంది, ఏనుగురాయి పంచాయతీ నడుమూరు గ్రామాల్లో బుధవారం అరకు అసెంబ్లీ సమన్వయకర్త రేగం మత్స్యలింగం, నేతలు పర్యటించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న పాలనలోనే అన్ని విధాలుగా గిరిజన ప్రాంతం అభివృద్ధి పథంలో పయనిసస్తోందన్నారు. గిరిజన గ్రామాలకు ఎన్నడూ లేని విధంగా రహదారులు బాగుపడడ్డాయనన్నారు. రానున్న ఎన్నికలల్లో వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలని ఆయన కోరారు , ఎంపీపీ సీతమ్మ, వైస్ ఎంపీపీ భాగ్యవతి, సర్పంచులు రమేష్, భాగ్యవతి, నరసింగరావు, ఎంపీటీసీ సుబ్బలక్ష్మి, నేతలు రాంప్రసాద్, కొండలరావు, గాసిరావు, రామ్మూర్తి, సురేష్, జచదేవ్, సన్యాసిరావు, తిరుపతి, దాసు ,పులిరాజు తదితరులు పాల్గొన్నారు.

అరకులోయ రూరల్: మండలంలోని పద్మాపురం పంచాయతీ కేంద్రంలో అరకు అసెంబ్లీ సమన్వయకర్త రేగం మత్స్యలింగం బుధవారం పర్యటించారు. గ్రామస్తులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఏజెన్సీలో ఏనాడు చేయని అభివృధి సంక్షేమం సీఎం జగనన్న పాలనలోనే జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్, సర్పంచ్ సుస్మిత, ఎంపీటీసీ సభ్యులు సత్రుగున్, రాంచందర్, నాయకులు సుంద్ర, రామ్మూర్తి, నొబో, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో భూ రీసర్వే పట్టాలను అరకు అసెంబ్లీ సమన్వయకర్త రేగం మత్స్యలింగం లబ్ధిదారులకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ 9 గ్రామాల గిరిజనులకు 1506 మందికి పట్టాలు పంపిణీ చేసినట్టు చెప్పారు. భూ రీసర్వేతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. డీటీ కృష్ణారావు, ఆర్ఐ సీతమ్మ, సర్పంచ్ సమిడ వెంకటపూర్ణిమ, వీఆర్‌వో కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో అభివృద్ధి పనులు ప్రారంభం



సంపంగిపుట్టులో రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ రాజుబాబు



మద్దివీధిలో తాగునీటి పథకానికి శంకుస్థాపన చేస్తున్న నాయకులు

హుకుంపేట: మండలంలోని సంపంగిపుట్టులో మండల పరిషత్ నిధులు రూ.5లక్షలతో చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనులకు ఎంపీపీ కూడా రాజు బాబు తదితరులు బుధవారం శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం శివారు గ్రామాల్లోనూ పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తోందన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు ఎం.విశ్వేశ్వరరావు, నాయకుడు కామరాజు తదితరులు పాల్గొన్నారు.

పెదబయలు: మండలంలోని గుల్లేలు పంచాయతీ మద్దివీధి గ్రామంలో తాగునీటి పథకం పనులకు సర్పంచ్ రమణమ్మ, నేతలు బుధవారం శంకుస్థాపన చేశారు. గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ కురేష్, నాయకులు నాయుడు, బాలరాజు, విజయ్‌కుమార్, సుబ్బారావు, గంగన్న. నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

చింతపల్లిరూరల్: మండల కేంద్రంలో గురువారం గ్రామ వలంటీర్లకు వందన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి హాజరవుతున్నారన్నారు. కార్యక్రమానికి పార్టీ శ్రేణులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

గర్భిణులకు పౌష్టికాహారం తప్పనిసరి



బాలింతలు, గర్భిణులకు బాలామృతం, పాలు, గుడ్లు అందజేస్తున్న ముసిలినాయుడు

కొయ్యూరు: మండలంలోని గుజ్జుమానుపాకల అంగన్‌వాడీ కేంద్రాన్ని మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు రేగటి ముసిలినాయుడు బుధవారం సందర్శించారు. రికార్డులు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న వైఎస్సార్ సంపూర్ణ పోషణ్ కిట్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గర్భిణులు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. పాలు, గుడ్లు, బాలామృతంను పంపిణీ చేశారు. ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ తీసుకోవాలన్నారు.

మాతృభాషను ప్రేమించాలి



మారేడుమిల్లిలో కవులు, రచయితల వేషధారణలో విద్యార్థులు

మారేడుమిల్లి : మాతృభాష పట్ల ప్రతి ఒక్కరూ మక్కువ పెంచుకోవాలని గుర్తేడు బాలురు ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం ఎ.సుందర్ అన్నారు. అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని బుధవారం పాఠశాలలో ఘనంగా నిర్వహిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతృభాషా వారసత్వ సంపద వంటిదని, భాషా మాట్లాడటం, నేర్చకోవడం ఒక కళ వంటిదన్నారు. దాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మాతృభాషా కోసం పనిచేసిన కవులు, రచయితలు భాషాభిమానుల సేవలను కొనియాడారు. విద్యార్థులకు పలువురి కవులు, రచయితలు వేషాధారణలతో పద్యాలు, పాటల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు.

పెదబయలు: స్థానిక జిల్లా శాఖ గ్రంథాలయంలో బుధవారం నిర్వహించిన అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా గ్రంథాలయాధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ మాతృభాషను విస్మరించొద్దని, తెలుగుభాషతో పాటు ఇతర భాషలను నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. పుస్తక పఠనం అలవర్చుకోవాలన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి



తహసీల్దార్ సత్యనారాయణ

రాజవొమ్మంగి : జనవరి నెల నుంచి ఇప్పటి వరకు ఓటర్ల సవరణకు సంబంధించి కార్యాలయానికి 204 ధరఖాస్తులు అందాయని రాజవొమ్మంగి తహసీల్దార్ డి.వి. సత్యనారాయణ బుధవారం తెలిపారు. వీటిలో ఫారం -6కు సంబందించి 95, ఫారం- 7కు చెంది 66, ఫారం 8కు చెంది 43 ధరఖాస్తులు వచ్చాయన్నారు. మండలంలో ఇంకా ఎవరైనా ఓటు నమోదు చేసుకొనే వారు వుంటే వెంటనే సంబంధిత బీఎల్వోకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కొత్తగా ఓటరు నమోదుకు ఫారం-6, ప్రవాస భారతీయులు అయితే ఫారం -6ఏ, తొలగింపు కోసం ఫారం-7, తప్పుల సవరణ, మార్పులు, చేర్పుల కోసం ఫారం-8, ఒక బూత్ నుంచి వేరొక బూత్‌కు మారేందుకు 8ఏ సమర్పించాలని వివరించారు. ప్రస్తుతం సార్వత్రిక ఎన్నికల విధుల్లో భాగంగా ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్నామన్నారు. పోలింగ్ కేంద్రానికి అవసరమైన సదుపాయాలపై చర్యలు తీసుకొంటున్నామన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఆయనతో పాటు డీటీ ఏ. సత్యన్నారాయణ, వీఆర్వోలు భారతి, సూర్యకాంతం వున్నారు.

విద్యార్థులు ఉన్నతులుగా ఎదగాలి



జి.మాడుగుల కళాశాలలో నృత్యాలు చేస్తున్న విద్యార్థులు



కొయ్యూరులో మాట్లాడుతున్న ఎంపీపీ రమేష్

కొయ్యూరు: స్థానిక గురుకుల జూనియర్ కళాశాలలో సీనియర్ ఇంటర్ విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం బుధవారం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ బడుగు రమేష్ మాట్లాడుతు విద్యార్థులు బాగా చదవి ఉన్నత స్థానాలకు చేరాలని ఆకాంక్షించారు. విద్యార్థి దశలో ఇంటర్ కీలకమైందని, ఇందులో మంచి ఉత్తీర్ణత సాధిస్తే ఉన్నత చదవులకు బాగా దోహదపడుతుందన్నారు. ఎంపీడీవో లాలం సీతయ్య మాట్లాడుతూ లక్ష్యాన్ని నిర్దేశించుకొని సాధించేందుకు కృషి చేయాలన్నారు. మంప ఎస్ఐ లోకేష్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. క్రమశిక్షణతో మెలగాలన్నారు. ప్రిన్సిపాల్ సూరిబాబు మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్న అన్ని రకాల వసతులను ఉపయోగించుకుని ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థి ,రమేష్ ప్రదర్శించిన మల్కమ్ ఆకట్టుకుంది.

జి.మాడుగుల: గురుకులం కళాశాలలో బుధవారం ఇంటర్ సెకండీయర్ విద్యార్థుల ఫేర్‌వెల్ పార్టీ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ప్రిన్సిపాల్ పారయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదవులు అభ్యసించి, అందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. హెచ్‌ఎంలు, ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

పనులు త్వరగా పూర్తి చేయాలి

అరకులోయ రూరల్: మండలంలో సుంకరమెట్ట పంచాయతీ పరిధిలో కెబెడ్డగుడ, కినంగుడ, లింబగుడ గ్రామాల్లో జల్‌జీవన్ మిషన్ ద్వారా నిర్మిస్తున్న తాగునీటి పథకాలు పనులు సత్వరంగా పూర్తి చేయాలని సర్పంచ్ చిన్నబాబు తెలిపారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ వేసవి కాలం కావస్తుండటంతో గ్రామల్లో తాగునీరు పథకాల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి తాగునీటి సమస్య లేకుండా చూడాలని కోరారు. ఆయా పనులపై ఉన్నతాధికారులు పర్యవేక్షించాలన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ



బందవీధిలో విద్యార్థినుల ఆరోగ్య విషయాలను తెలుసుకుంటున్న ఏటీడబ్ల్యూవో తిరుపాల్

జి.మాడుగుల: విద్యార్థుల ఆరోగ్య పట్ల ఉపాధ్యాయులు, ఆశ్రమ పాఠశాలల వసతి గృహ నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఏటీడబ్ల్యూవో తిరిపాల్ ఆదేశించారు. మండలంలో కె.కోడాపల్లి పంచాయతీ బందవీధి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత బాలికల పాఠశాలను బుధవారం ఆయన సందర్శించారు. పాఠశాలలో విద్యార్థినుల ఆరోగ్యాల గూర్చి యాజమాన్యం అడిగి తెలుసుకోవాలన్నారు. అనారోగ్యం, వింతప్రవర్తన, మందబుద్ధి ఉంటే వెంటనే యాజమాన్యం గుర్తించి తగిన వైద్యం అందించాలని ఆదేశించారు. బందవీధి ఆశ్రమ పాఠశాలలో ఒక విద్యార్థిని మందబుద్ధితో ప్రవర్తిస్తుంటుందని, ప్రవర్తన సరిగా లేదని హెచ్ ఎం, డిప్యూటీ వార్డెన్ ఏటీడబ్లూవో దృష్టికి తీసుకొచ్చారు. విద్యార్థినికి తగిన వైద్యం అందించటానికి దృష్టి పెట్టాలని ఆయన సూచించారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవాలు

అనకాపల్లి: స్థానిక మెయిన్‌రోడ్డులో గల శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ఆలయ శతవార్షికోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. రెండో రోజైన బుధవారం కన్యకాపరమేశ్వరి అమ్మవారికి నిత్యార్చన, విశేష ఆరాధన, నీరాజన మంత్ర పుష్ప సమర్పణ తదితర కార్యక్రమాలు నిర్వహించినట్టు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు చెప్పారు. ఆలయానికి వచ్చే భక్తులకు అమ్మవారి ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు బిళ్లపాటి కృష్ణకుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు, భక్తులు పాల్గొన్నారు. గురువారం ఉదయం 1008 గాజులతో సహస్ర నామార్చన నిర్వహించనున్నట్టు ఆలయ అధ్యక్షుడు బిళ్లపాటి కృష్ణకుమార్ చెప్పారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

అనకాపల్లి: స్థానిక ఆయుర్వేద వైద్యాలయంలో బుధవారం ఉచితగా యోగా శిక్షణ కార్యక్రమాన్ని ఎన్టీఆర్ వైద్యాలయం ఆవరణలో ఆయుర్వేద వైద్యాలయం వైద్యురాలు కె.లావణ్య ప్రారంభించి, మాట్లాడారు. నిత్యం యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా జీవించవచ్చన్నారు. యోగా శిక్షకులు అప్పారావు, చంద్రిక ద్వారా విద్యార్థులకు, ఆయుర్వేద ఆస్పత్రికి వచ్చే రోగులకు ఉచితంగా యోగా శిక్షణ ఇస్తారని చెప్పారు. దీర్ఘకాలిక సమస్యలతో బాధపడే రోగులకు యోగా ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు యోగా చేయాలని తెలిపారు. రోగులతో యోగాసనాలు చేయించారు.

ఈకేవైసీ నమోదు వేగవంతం



వెంకటనగరంలో ఈకేవైసీ నమోదు చేస్తున్న వ్యవసాయశాఖ సిబ్బంది



జీకే వీధిలో ఈకేవైసీ నమోదును పరిశీలిస్తున్న ఏవో మధుసూదనరావు

అడ్డతీగల: ప్రతి రైతు ఈకేవైసీ నమోదు చేయించుకుని రైతులంతా పీఎం కిసాన్ పథకం పొందడానికి అర్హత పొందాలని మండల వ్యవసాయాధికారి ఎం.సువర్ణకుమారి అన్నారు. సాధారణ సాగు భూముల్లో రైతులకు వందశాతం ఇప్పటికే ఈకేవైసీ పూర్తయినట్ట చెప్పారు. మండలవ్యాప్తంగా 2,310 మంది కొండపోడు పట్టాదారులకు 95 శాతం ఈకేవైసీ నమోదు చేయించనట్టు పేర్కొన్నారు. ఇంకా మిగిలిన కొండపోడు రైతులు ఎవరైనా ఉంటే వెంటనే సంబంధిత వ్యవసాయ సిబ్బందిని కలిసి ఈకేవైసీ నమోదు చేయించుకోవాలన్నారు. గ్రామాల్లోనూ వ్యవసాయశాఖ సహాయకులు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారన్నారు.

గూడెంకొత్తవీధి: పీఎం కిసాన్ ఈకేవైసీని రైతులు వెంటనే చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి మదుసూధన్‌రావు తెలిపారు. మండల కేంద్రంలో బుధవారం ఈకేవైసీ తీరును ఆయన పరిశీలించారు. ప్రతీ ఒక్కరు విధిగా ఈకేవైసీ చేయించుకుంటే కిసాన్ నిధులు వారి ఖాతాకు చేరుతాయన్నారు. దీనిని అంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఏర్పాటు



బోర్నగూడెంలో కేంద్రాన్ని ప్రారంభిస్తున్న యూబీఐ బీఎం ప్రవీణ్

రంపచోడవరం: మండలంలోని బోర్నగూడెం గ్రామంలో బుధవారం ఆర్థిక అక్షరాస్యత కేంద్రాన్ని యూనియన్ బ్యాంకు నోడల్ అధికారి పి.ప్రవీణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక భద్రత పథకాలలో భాగంగా ప్రతీ ఒక్క ఖాతాదారుడికి పీఎం సురక్ష బీమా యోజన, పీఎం జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన పథకాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.ఈ పథకాల్లో తప్పని సరిగా ప్రతీ ఒక్కరు నమోదు చేసుకోవాలన్నారు. బ్యాంకు లావాదేవీలుకు సంబంధించి ఓటీపీ, పిన్ నెంబర్స్ ఇతర వ్యక్తులకు తెలియకుండా గోప్యత పాటించాలన్నారు. ఈ కేంద్రాల ద్వారా బ్యాంకులు అందించే పథకాలను సద్వినియోగం చేసుకొవాలని కోరారు.


రైతులు, పీఏసీఎస్‌ల అభ్యున్నతికి కృషి



పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జిగా బాధ్యతలు చేపట్టిన చిన్నారావును సన్మానిస్తున్న ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు

జి.మాడుగుల: గిరిజన రైతులను వ్యవసాయపరంగా అభివృద్ధికి వ్యవసాయ పరపతి సంఘం(పీఏసీఎస్)ద్వారా రుణాలు అందించటానికి కృషి చేస్తానని పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి, సొలభం ఎంపీటీసీ సభ్యుడు కూడా చిన్నారావు తెలిపారు. ఆయన బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు ఎంపీటీసీ సభ్యులు సన్యాసిదొర, చిట్టిబాబు, సర్పంచ్ రాంబాబు, జెసీఎస్ మండల కన్వీనర్ కళ్యాణం, పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ అంద్రయ్య ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ రైతులు, పీఏసీఎస్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. పీఏసీఎస్ పర్సన్ ఇన్స్‌చార్జిగా నియమించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మికి కృతజ్ఞతలు తెలియజేశారు. పీఏసీఎస్ డైరెక్టర్ వంజరి సన్యాసినాయుడు, పార్టీ రాష్ట్ర విద్యార్థి విభాగ కార్యదర్శి వెంకటేష్, నాయకులు వలసయ్య, బాబూరావు, సూర్యప్రకాష్ నాయుడు, ప్రశాంత్, రమణ, అబ్బాయినాయుడు, రైతు సాధికార సంస్థ సీఈవో గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

జీడి తోటల్లో సస్యరక్షణ పనులు



ట్రాక్టర్‌తో మందు పిచికారీ చేస్తున్న రైతులు

రాజవొమ్మంగి: జీడిమామిడి తోటల్లో పూత, పురుగుళ్ళు, తెగుళ్ళు నివారణ మందులు పిచికారీ కోసం రైతులు వివిధ పద్ధతులు అవలంభిస్తున్నారు. నూతన విధానంలో రైతులు ఇటీవల ట్రాక్టర్లను ఉపయోగిస్తున్నారు. గతంలో నాప్‌సాక్ స్ప్రేయర్లు, పిచికారీ పంపులను ఉపయోగించేవారు. ఒక ఎకరాలో మందులు పిచికారీ చేయాలంటే దాదాపు 2 గంటల సమయం పట్టేది. కాగా ఇప్పుడు శ్రమ, ఖర్చును తగ్గేలా ప్రస్తుతం ట్రాక్టర్లను ఉపయోగించి జీడిమామిడి తోటలపై పురుగు మందులు పిచికారీ చేస్తున్నారు. ఈ పద్ధతిలో ఎకరా తోటలో అర గంటలో పురుగుమందులు పిచికారీ చేయవచ్చంటున్నారు. ఎత్తుగా పెరిగిన తోటల్లో పురుగుమందులు కొట్టడం ప్రమాదకరమే కాక, శ్రమతో కూడుకోవడంతో ప్రస్తుతం ట్రాక్టర్ ద్వారా పురుగుమందు స్ప్రే చేయడానికి రైతులు ఇష్టపడుతున్నారు. ఈ పద్ధతిలో ట్రాక్టర్ ట్రాలీలో 500 లీటర్ల ప్లాస్టిక్ డ్రమ్ము ఏర్పాటు చేసి దానికి కంప్రెషర్ పంప్‌ను ఏర్పాటు చేస్తారు. మందు కలిపిన నీటిని ఈ ట్యాంకుల్లో వేసి కంప్రెషర్ పంపు ద్వారా పిచికారీ చేస్తున్నారు. 500 లీటర్ల మందు స్ప్రే 8 ఎకరాల్లో సులువుగా పిచికారీ చేయవచ్చని రైతులు చెపుతున్నారు. ఈ పద్ధతిలో ఎకరా నేలలో పిచికారీ చేసేందుకు రూ.200లు అవుతందని, ఈ పద్ధతిలో ఖర్చుతో పాటు సమయం కూడా కలసి వస్తోందంటున్నారు. దీంతో ఇటీవల ఈ పద్ధతికే రైతులు మొగ్గ చూపుతున్నారు.